నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక


# తెలంగాణ జిల్లాలు


ఆదివారం 22, డిసెంబర్ 2024 | పేజీలు: 04





# వనపర్తికి స్వర్ణోత్సవ శోభ

## 50 ఏండ్లు పూర్తి చేసుకున్న డిగ్రీ కళాశాల

## వేడుకలకు సర్వం సిద్ధమైన పూర్వ విద్యార్థులు..

- దేశ విదేశాల నుండి హాజరవుతున్న పూర్వ విద్యావంతులు..
- ఆకస్మిక షెడ్యూల్‌తో రద్దయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన



వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్) జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి):

రాజ వంశీయుల కాలం నుండి విద్యకు నిలయంగా వెలుగుతున్న వనపర్తికి స్వర్ణోత్సవ శోభ సంతరించుకోనుంది. వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహించేందుకు పూర్వ విద్యార్థులు పూనుకోవడంతో దేశ నలుమూలల్లో స్థిరపడిన విద్యావంతులు, విదేశాల్లో రాణిస్తున్న పూర్వ విద్యార్థులు సైతం ఈ వేడుకలకు హాజరుకానుండటంతో స్వర్ణోత్సవ శోభతో అక్షర పరిమళాలు వికసించనున్నాయి. రాణి లక్ష్మీ దేవమ్మ డిగ్రీ కళాశాలగా మొదట్లో ఇక్కడ ప్రారంభించి విద్యకు రోజురోజుకు ప్రాధాన్యత పెరుగుతుండటంతో టైపు కృష్ణయ్యతో పాటు అనేక మిగతా 2లో..



# కరెంటు షాక్‌తో విద్యార్థి మృతి

- పక్కనే పంటకు వేసిన విద్యుత్ కంచె తగిలి ఘోరం చోటు చేసుకున్న వైనం
- గుండెల విసేలా రోదించిన విద్యార్థి తల్లిదండ్రులు
- ప్రధాన రహదారిపై బైఠాయించిన విద్యార్థి సంఘాలు, ఆయా పార్టీల నాయకులు

3లో

## దేవాదుల వంటి ప్రాజెక్టులు

# రాష్ట్ర ప్రగతికి చిహ్నాలు

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

## భూ నిర్వాసితులకు రూ.11.40లక్షల విలువైన చెక్కులు




పెద్దవంగర, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి సైదులు)-డిసెంబర్ 21:

భూ నిర్వాసితుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పోచంపల్లి గ్రామంలో దేవాదుల ప్యాకేజీ (6) కింద భూములు కోల్పోయిన 250 మందికి రూ.11 కోట్ల 40 లక్షల చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్యాకేజ్ ద్వారా భూ నిర్వాసితులకు ఆర్థిక సహాయం అందించడమే కాకుండా వారి జీవనోన్నతికి అవసరమైన సహాయ సహకారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. దేవాదుల ప్రాజెక్టు వంటి అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రానికి ప్రగతి దిశగా ముందడుగు వేయిస్తాయని,ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రభావితమైన ప్రజల హక్కులు, జీవన ఉపాధితో పాటు నష్టపోకుండా చూసుకోవడం ప్రభుత్వ బాధ్యత మిగతా 2లో..



# వనపర్తికి స్వర్ణోత్సవ శోభ



(మొదటిపేజీ తరువాయి..)

పోరాటాలు కొనసాగించడంతో అప్పటి ఎమ్మెల్యే డాక్టర్ బాలకృష్ణయ్య చొరవతో రాని లక్ష్మీదేవమ్మ డిగ్రీ కళాశాల ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చింది. సువిశాలమైన ప్రాంతంలో ఏర్పాటు అయిన ఈ కళాశాలలో డిమాండ్ కు అనుగుణంగా విద్యా అవకాశాలు, అవసరాలకు తగ్గట్టుగా నూతన కోర్సులతో విరాజిల్లుతోంది. ఒక 20 నుంచి 25 ఏళ్ల క్రితం రాష్ట్రస్థాయిలో ఏ డిగ్రీ కళాశాలలో సీటు లభించినా దక్కని ఉత్సాహం వనపర్తిలో లభిస్తే అదృష్టంగా భావించేవారు. వనపర్తి లో విద్యను అభ్యసించేందుకు వనపర్తి నుంచే కాక గద్వాల, మహబూబ్నగర్, కొల్లాపూర్, కల్వకుర్తి, నాగర్ కర్నూల్, నల్గొండ, మెదక్, కర్నూల్ తదితర ప్రాంతాల నుండి ఇక్కడికి వచ్చి విద్యను అభ్యసించేవారు. అంతేకాకుండా హైదరాబాద్ నుండి ప్రతిరోజు రాకపోకలు సాగిస్తూ వనపర్తి లో విద్యనభ్యసించిన విద్యార్థులు ఎందరో ఉన్నారు.

## ఉన్నత స్థాయి నుండి అత్యున్నత స్థాయి వరకు...!

వనపర్తిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పడి 50 అవుతున్నప్పటికీ ఆ క్రేజీ ఏమాత్రం తగ్గడం లేదు. ఇప్పటికీ ఈ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వనపర్తి నుంచే కాకుండా ఇతర జిల్లాల విద్యార్థులు నేటికీ విద్యను అభ్యసిస్తున్నారు. వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివి రాజకీయ నాయకులుగా, న్యాయవాదులుగా, డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, న్యాయమూర్తులుగా, ఐఏఎస్, ఐపీఎస్, లెక్చరర్లుగా స్థిరపడడంతో పాటుగా దేశ విదేశాల్లోనూ రాణిస్తూ వనపర్తి ఘనతను చాటి చెబుతున్నారు. ప్రస్తుతం ఈ స్వర్ణోత్సవ వేడుకలను భవిష్యత్తు తరాలకు, నేటి విద్యార్థులకు, యువతరానికి స్ఫూర్తిదాయకంగా ఉండేందుకు ఈ స్వర్ణోత్సవ వేడుకలను ఆర్గనైజర్లు 9 రకాల కమిటీలను వేసి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారు. ఇందుకోసం గత ఏడాది, రెండేళ్ల కాలం నుండి విస్తృతంగా చర్చలు జరుపుతూ దేశ విదేశాల్లో ఉన్న పూర్వ విద్యార్థులను కమ్యూనికేట్ చేస్తూ ముందుకు సాగుతున్నారు. స్వర్ణోత్సవ వేడుకలను ఎలాగైనా జరిపి తీరాలనే దృఢ సంకల్పంతో మరీ ముఖ్యంగా ఆరు నెలల నుంచి కార్యక్రమాన్ని ఒక కొలిక్కి తెచ్చారు. దీంతో స్థాయి, హోదాలను మరిచి పూర్వ విద్యార్థులుగా చదివిన కళాశాలకు స్వర్ణోత్సవం చేసేందుకు సన్నద్ధమయ్యారు. ఈ నేపథ్యంలోనే వనపర్తి తో అనుబంధం ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యేందుకు అధికారికంగా షెడ్యూల్ ఖరారు అయినప్పటికీ అనివార్య కారణాలతో ముఖ్యమంత్రి రాక వాయిదా పడింది. అయినప్పటికీ దేశ విదేశాల నుంచి వచ్చే వారి ఉత్సాహాన్ని నిరుత్సాహ పరచకుండా కార్యక్రమాన్ని నేడు యధావిధిగా కొనసాగించేందుకు ఆర్గనైజర్లు తీవ్రంగా శ్రమిస్తున్నారు.






## చదివిన చోటే బోధకులు..

రాణి లక్ష్మీ దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 40,50 ఏళ్ల కిందట చదివిన పూర్వ విద్యార్థులు నేడు అధికారికంగా ఇదే కళాశాలలో బోధకులుగా విధులు నిర్వర్తిస్తుండడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. చదివిన కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం అంటే 10 ఏళ్లు, 20 ఏళ్లు కాకుండా 50 ఏళ్ల తర్వాత తోటి చిన్ననాటి మిత్రులను కలిసే అవకాశం దక్కుతుందని వారు తెగ ఆనంద పడుతున్నారు.

# దేవాదుల వంటి ప్రాజెక్టులు రాష్ట్ర ప్రగతి చిహ్నాలు



(మొదటిపేజీ తరువాయి..)

అని గుర్తుచేశారు.

## భూమి కోల్పోయిన వారికి ఆర్థిక సహాయం

భూమి కోల్పోయిన వారికి ఆర్థిక సహాయం అందించడం ద్వారా కొత్త జీవనశైలిని ఏర్పరచుకునే అవకాశం కల్పించడం,సమగ్ర పునరావాస పథకాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ ప్యాకేజ్ (6) ద్వారా భూ నిర్వాసితుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన ఈ కీలక కార్యక్రమం న్యాయబద్ధత తో కూడిన అభివృద్ధి పునాది వేస్తుందని ఆమె స్పష్టం చేశారు.. భూ నిర్వాసితుల కష్టాలను పరిష్కరించడంలో కీలక భూమిక పోషిస్తుందని, నిధుల పంపిణీ సమయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఈ పథకం విజయవంతం కావడంలో ప్రతి ఒక్కరి సహకారం ముఖ్యమని, ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా సహాయపడతామని హామీ ఇచ్చారు. భూ నిర్వాసితుల అభ్యున్నతే ప్రభుత్వ అసలు లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మార్కెట్ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి, తొర్రూరు ఆర్డీవో, ఇరిగేషన్ సీతారాం, కృష్ణ ప్రసాద్, ఎంపీడీఓ వేణుమాధవ్, బ్లాక్ అధ్యక్షుడు హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, ధరావత్ సురేష్ నాయక్, సంచు సంతోష్, సీనియర్ నాయకులు గంజి విజయ్ పాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, రంగు మురళి, డైరెక్టర్లు మన్మోహన్ రెడ్డి, పూర్ణ చందర్, గోపాల్, గ్రామ పార్టీ అధ్యక్షుడు రాసాల ప్రభాకర్, వేణు, రాజు, సోము నాయక్, సమయ్య, యువజన నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సును జయప్రదం చేద్దాం

**– గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సమన్వయకర్త, గాంధీ విగ్రహాల కన్వీనర్ గాంధారి ప్రభాకర్.**

ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్ పల్లి కంటోన్మెంట్ డిసెంబర్ 21:

జాతీయ గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు ను జయప్రదం చేయాలని, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సమన్వయకర్త, రాష్ట్ర ఉపాధ్యక్షులు, గాంధీ విగ్రహాల కన్వీనర్ గాంధారి ప్రభాకర్ తెలిపారు. ఓల్డ్ బోయిన్ పల్లి లోని గాంధారి ప్రభాకర్ నివాసంలో ఆయన మాట్లాడుతూ... గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ 50 సంవత్సరాల సందర్భంగా, మహాత్మా గాంధీ విజ్ఞానం, ఆశయాలు, విశ్వవ్యాప్తం చేసే దిశగా 500 గాంధీ విగ్రహాలను సామూహిక ఆవిష్కరణ చేయడం జరుగుతుందని, అందులో భాగంగానే నేడు డిసెంబర్ 22న యాదగిరిగుట్ట లోని మున్సిపల్ గ్రౌండ్ ప్రాగణంలోని గాంధీ విగ్రహ ఆవిష్కరణ జరుగుతుందని అన్నారు. అతి ఎత్తైన మహాత్మా గాంధీ విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేస్తానని చెప్పడం జరిగిందని, రేవంత్ రెడ్డి ప్రకటనను స్వాగతిస్తూ, ఈ యొక్క



గాంధీ విగ్రహ ఆవిష్కరణను తన సొంత నిధులతో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో 200 మంది విద్యార్థులు గాంధీ వేషధారణలతో చెరకల ప్రదర్శన, 500 విగ్రహాల సామూహిక ఆవిష్కరణ, గ్రామ నిర్మాతల ఉత్పత్తుల ప్రదర్శన, వ్యవసాయ పనిముట్ల ప్రదర్శన, గాంధీ ఫోటో గ్యాలరీ, 2025 క్యాలెండర్ ఆవిష్కరణ తదితర కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం ప్రతి మండల కేంద్రంలో ఎత్తైన గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి, గాంధీ విజ్ఞానాన్ని ఆశయాలను ప్రజలకు తెలియజేయడం కోసం గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ కృషి చేస్తుందని చెప్పారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రాష్ట్ర కమిషనర్ హార్టికల్చర్, సేరికల్చర్ షేక్ యాస్మిన్ భాషా, ఆర్యవైశ్య చైర్మన్ కాల్వ సుజాత, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ ప్రముఖులు, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ సభ్యులు తదితరులు హాజరవుతున్నారని, ప్రతి ఒక్కరు సామూహిక గాంధీ విగ్రహ ఆవిష్కరణ, అరుదైన విషయం ప్రపంచ గిన్నిస్ బుక్ రికార్డులో మీరు సైతం భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు గ్లోబల్ గాంధీ ఫ్యామిలీ ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి, కన్వీనర్ పావని, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ మెరుగు మధు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు షాక్ తో స్కూల్ విద్యార్థి మృతి

**-పక్కనే పంటకు వేసిన విద్యుత్ కంచె తగిలి ఘోరం చోటు చేసుకున్న వైనం.**

**-గుండెల విసేలా రోదించిన విద్యార్థి తల్లిదండ్రులు.**

**-ప్రధాన రహదారిపై బైఠాయించిన విద్యార్థి సంఘాలు, ఆయా పార్టీల నాయకులు.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

స్కూల్ పక్కనే ఉన్న వ్యవసాయ పంట పొలాలకు అమర్చిన విద్యుత్ కనెక్షన్ కు తగిలి ఓ విద్యార్థి అక్కడికక్కడే దుర్మరణం చెందిన సంఘటన వనపర్తి జిల్లాలో చోటుచేసుకుంది. ఈ విషాద సంఘటనతో బిడ్డపై ఎన్నో ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులకు కడుపు కోతను మిగిల్చింది. ఉజ్వల భవిష్యత్తు ఉన్న ఓ విద్యార్థి శనివారం విద్యుదాఘాతానికి గురై క్షణాల్లో ప్రాణాలను కోల్పోయాడు. వివరాల్లోకి వెళితే వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం పెద్దమారు



గ్రామానికి చెందిన శిరీష -భాస్కర్ రావు ద%శీ%పతుల కుమారులు హరీష్ (15),గౌతమ్ లు వనపర్తి శివారులోని తిరుమలయ్య గుట్ట వద్ద ఉన్న రేడియంట్ పాఠశాల హాస్టల్ లో ఉండి చదువుతున్నారు. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న హరీష్,మరో విద్యార్థి లోకేష్ లు ఎవరికీ తెలియకుండా ఉదయాన్నే పక్కనే ఉన్న వేరుశనగ పొలం వద్దకు వెళ్లారు. పొలానికి పెట్టిన కరెంట్ వైర్లు గమనించని హరీష్ వేరుశనగ పల్లీల కోసం దాటే%శీ%దుకు ప్రయత్నిస్తుండగా ..విద్యుత్ వైర్లు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. అది చూసిన మరో విద్యార్థి లోకేష్ వెంటనే పాఠశాల యాజమాన్యానికి సమాచారం అందించారు. అప్పటికే విద్యార్థి మృతి చెందాడు. విద్యార్థి మృతి విషయం తెలుసుకున్న తల్లీ దండ్రులు బిడ్డను చూసి కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ సంఘటనతో మిగిలిన విద్యార్థులను లోపల ఉంచి ఉపాధ్యాయులు పాఠశాలకు తాళాలు వేసి వెళ్లిపోయారు.

**ప్రధాన రహదారిపై బైఠాయింపు**

బిపాఠశాల యాజమాన్య నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపం కారణంగా ఓ విద్యార్థి విద్యుత్ షాక్ గురై మృతి చెందడంతో అక్కడికి చేరుకున్న విద్యార్థి సంఘాలు , బీజేపీ నాయకులు పాఠశాలను ముట్టడించి ఆందోళన చేపట్టారు. దీంతో రంగప్రవేశం చేసిన పోలీసులు వారిని బలవంతంగా పాఠశాల నుంచి బయటికి పంపించారు. అనంతరం రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. విద్యార్థి మృతికి కారణమైన పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పాఠశాలను డిమాండ్ చేశారు. దాదాపు గంటకు పైగా ధర్నా చేపట్టడంతో ఎక్కడి వాహనాలు అక్కడే ఆగిపోయాయి. వెంటనే అక్కడికి చేరుకున్న డిఎస్పీ. వెంకటేశ్వర్ రావు వారిని సముదాయించారు. విద్యార్థి కుటుంబానికి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

## సాయినగర్ కాలనీ పారిశుధ్య లోపించకుండా తగు చర్యలు తీసుకుంటున్న కౌన్సిలర్ సుంకిరి నిర్మల బాలరాజు

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ డిసెంబర్ 21

అచ్చంపేట మున్సిపాలిటీ పరిధిలోని సాయి నగర్ కాలనీ రెండో వార్డులో వార్డు కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజు వార్డులో ఉన్న సమస్యలను తెలుసుకొని అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గర్లపాటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో సాయి నగర్ కాలనీలో ఉన్న డ్రైనేజ్ మరియు చెత్తచెదారాన్ని దగ్గర ఉండి శుభ్రము చేయించి అదేవిధంగా మున్సిపల్ సిబ్బందితో కాలనీ మొత్తం బిల్డింగ్ పౌడర్ చల్లించడం జరిగినది. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజు మాట్లాడుతూ సాయి నగర్ కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి వచ్చిన ఎమ్మటే నా సాయసక్తులుగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సహకారముతో పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు.



# ఫారెస్ట్ అధికారులకు చిక్కిన నక్క

**-కలెక్టరేట్ సమీపంలో అటుగా వెళుతున్న వ్యక్తికి కనిపించిన నక్క.**

**-సరైన ఆహారం దొరకక అనారోగ్యానికి గురైనట్లు ఫారెస్ట్ అధికారి వెల్లడి.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

అడవిలో స్వేచ్ఛగా సంచరిస్తూ కంటబడిన కళేబరాలను, జంతువులను వేటాడి తినే అడవి నక్క ఫారెస్ట్ అధికారులకు చిక్కింది. శనివారం కలెక్టరేట్ కు వెళుతున్న డి. మాణిక్య రెడ్డి అనే వ్యక్తి కలెక్టరేట్ ముందు నక్కను చూశారు. కలెక్టరేట్లో తాను తన వ్యక్తిగత పని ముగించుకొని తిరిగి వెళుతుండగా నక్క అక్కడే ఒకే చోట ఉండడాన్ని గుర్తించి వెంటనే ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చాడు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ విజయకుమార్ తన సిబ్బందితో కలెక్టరేట్ సమీపానికి చేరుకొని నక్కను వలవేసి బంధించి పట్టుకున్నారు. గత కొన్ని రోజులుగా నక్కకు సరైన ఆహారం దొరకనందున బలహీనంగా మారి అనారోగ్యానికి గురైందని, అందుకే ఎటు కదలలేక ఒకే చోట నిలుచుందని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ తెలిపారు. బంధించిన నక్కకు వైద్యం, ఆహారం అందించి కోలుకున్న తర్వాత తిరిగి అడవిలో వదిలిపెడతామని తెలిపారు. సమాచారం తెలిపిన డి. మాణిక్యం రెడ్డిని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ అభినందించారు.

# పిల్లల ప్రతిభను వెలికి తీయడం కోసమే రైమ్స్ పోటీలు

**గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం.**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిసెంబర్ 21:




విద్యార్థులు వివిధ రకాల గేమ్స్ లలో పాల్గొంటే చదువులలో చక్కగా రాణిస్తారని, జి.ఎం. గోపాల్ రెడ్డి, ఎ.జి.ఎం పురుషోత్తమ్ రెడ్డి లు అన్నారు. కొంపల్లి నారాయణ సి.బి.ఎస్.ఈ పాఠశాలలో శనివారం ఈ కిడ్స్ కి రైమ్స్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జి.ఎం. గోపాల్ రెడ్డి, ఎ.జి.ఎం పురుషోత్తమ్ రెడ్డి వాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ... పిల్లలకు రైమ్స్ కాంపిటీషన్ ద్వారా వారిలో ప్రతిభను వెలికి తీయడంతో పాటు, చదవడం, రాయడం అలవోకగా నేర్చుకుంటారని అన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన పిల్లలకు బహుమతులు అందజేశారు. ఈ పోటీలలో విద్యార్థులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని, వారి పిల్లలను చూసుకుంటూ ఆనందంలో తెలిపోయారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ భార్గవి, అడ్మినిస్ట్రేషన్ గంగాధర్, హైస్కూల్ ఎ.డి. నేహ, వైస్ ప్రిన్సిపల్ అంబిక తో పాటు ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముస్లింల సమాధులను తొలగిస్తే సహించేదే లేదు

## ప్రభుత్వం కూల్చివేతలపై ఫైర్ అయిన మహమ్మద్ యాసీన్

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిసెంబర్ 21:



హైవే ఎలివేటెడ్ కారిడార్ వలన ముస్లింల సమాధులను తొలగిస్తే సహించేది లేదని, తెలంగాణ ఉద్యమకారుడు, మైనారిటీ నాయకుడు మహమ్మద్ యాసీన్ అన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గం న్యూ బోయిన్ పల్లిలోని ముస్లింల స్మశాన వాటిక దగ్గర ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనుకుంటే, స్మశాన వాటికకు రోడ్డుకు అటువైపు ఉన్న కేంద్ర రక్షణ శాఖ భూములను వినియోగించుకోని, హైవే హెలివేటెడ్ కారిడార్ నిర్మించాలని కోరారు. ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ లాగా మతకొలాలను తెలంగాణలో సృష్టించాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. కొన్ని దశాబ్దాల నుండి బోయిన్ పల్లిలో ముస్లింల పూర్వీకుల సమాధులు ఉన్నాయని, ముస్లింల పండుగ పర్వదినా సందర్భాలలో సమాధుల దగ్గర ప్రత్యేక ప్రార్థనలు చేసుకుంటామని తెలిపారు. సుమారు ఎకరా స్థలం కోల్పోతే తమ పూర్వీకుల సమాధులు తొలిగిపోతాయని, ఈ కారిడార్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి గుళ్ళు, మసీదులు కూల్చకుండా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు





## పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పాలకుర్తి(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 21

మండల కేంద్రంలోని భాసరత్ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన మినీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేకు కట్ చేసి నియోజకవర్గ ప్రజలకు ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి క్రిస్టియన్ సోదరులు ప్రేమ,శాంతి, సామరస్యానికి ప్రతీకలని, వారి అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తుందని క్రిస్టియన్ సమాజం ఆరోగ్యం, విద్య, సేవామూల్యాలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని. క్రిస్టియన్ సోదరులు సాంఘిక సమతా సిద్ధాంతాలకు ఆచరణ రూపాన్ని అందించారని పేర్కొన్నారు..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ..క్రిస్మస్ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని. క్రిస్టియన్ సోదరుల అభ్యున్నతికి ప్రభుత్వం అవసరమైన అర్థిక సహాయ పథకాలు, ఆశ్రమాల అభివృద్ధి,పుణ్యక్షేత్రాల పునరుద్ధరణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

క్రిస్టియన్ సోదరులకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రత్యేకంగా స్వయం ఉపాధి పథకాలు ప్రవేశపెట్టినట్లు చెప్పారు. విద్యా రంగంలో అవకాశాలు స్కాలర్షిప్స్ అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, మానవత్వంను పురస్కరించుకుంటుందన్నారు. ప్రజల మధ్య సామరస్యాన్ని పెంచే దిశగా ప్రభుత్వం సభ్యసమాజం మద్దతు తీసుకుంటుందని తెలిపారు..

ప్రతీ వ్యక్తి సంక్షేమమే మన ప్రభుత్వ లక్ష్యం అని స్పష్టం చేస్తూ, క్రిస్మస్ పండుగ సందేశాన్ని అందరితో పంచుకున్నారు. సమాజం అంతటా స్నేహసౌహార్ధాలు విస్తరించాలని ఆకాంక్షించారు..

ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్లు హనుమాండ్ల తిరుపతి రెడ్డి, లావుద్య మంజుల భాస్కర్, బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, హమ్యా నాయిక్, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి,సు%శీ%చు సంతోష్, ధారావత్ సురేష్, ఈదులకంటి రవీందర్ రెడ్డి, ముద్దసాని సురేష్, నల్ల శ్రీరామ్, అధికారులు, పాస్టర్స్, క్రిస్టియన్ మత పెద్దలు, నాయకులు, తదితరులు, పాల్గొన్నారు..

# కార్మిక చట్టాలను హరించి వేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

## ఎఐసిటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరిపెల్లి మొగిళి, జాటోత్ బిచ్యానాయక్

కేసముద్రం(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 21

దశాబ్దాల తరబడి పోరాటాలు చేసి సాధించుకున్న కార్మికుల హక్కులను కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు హరించి వేస్తున్నాయని అఖిలభారత కార్మిక సంఘాల కేంద్రం(%ూ×జుఖ%) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రిపెల్లి మొగిళి, జాటోత్ బిచ్యానాయక్ లు ఆరోపించారు. కేసముద్రం మునిసిపాలిటీ పరిధిలోని కేసముద్రం విలేజ్ లో శనివారం ఆ సంఘం జిల్లా ప్రధమ మహాసభల కరపత్రాన్ని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు సాధించుకున్న 44 రకాల చట్టాలను అమలు చేయకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు కోడ్ లుగా మార్చి కార్మికుల హక్కులను కాలరాస్తుందని ఆరోపించారు. కేంద్రంలోని బిజెపికి రాష్ట్రంలోని కాంగ్రెస్ వత్తాసు పలుకుతూ కార్మికుల హక్కులను అమలు చేయకుండా హరించి వేస్తోందని అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన నిధిని ఇతర అవసరాలకు మళ్లించి కార్మికులకు అన్యాయం చేశారని అన్నారు. కంపెనీల్లోని కార్మికులకు ఈఎస్ఐ పిఎఫ్ తదితర సౌకర్యాలను అమలు చేయకుండా యాజమాన్యాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని అన్నారు. కార్మికుల హక్కులను సాధించుకునే పోరాటానికి సన్నద్ధం చేసేందుకు సంఘం జిల్లా మహాసభలు దోహదపడతాయని అన్నారు. కేసముద్రం మునిసిపాలిటీ పరిధిలోని అమినాపురంలో వచ్చే జనవరి 3న సంఘం జిల్లా ప్రధమ మహాసభలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ మహాసభలకు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎన్.చంద్రశేఖర్, ఎంసిపిఐ రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎఐకెఎఫ్ జాతీయ కార్యదర్శి మొర్తాల చందర్ రావు, జాతీయ కార్యవర్గ సభ్యులు సింగాతి సాంబయ్య, ఎంసిపిఐ జిల్లా కార్యదర్శి పానుగంటి నర్సయ్యలు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉల్లి రాజేశ్వరరావు, దయ్యాల కుమార్, గుండు లక్ష్మణ్, ఆవుల సారయ్య, కోడి వీరయ్య, బెజ్జం నాగన్న, చెవ్వ సంతు, గుగులోత్ వీరు తదితరులు పాల్గొన్నారు.



# బాక్సింగ్ లో అర్హత లేని వారిని ఆడనివ్వకండి

### -క్రీడా ప్రాధికార సంస్థ వైస్ ఛైర్మన్ సోనీ బాలదేవికి విజ్ఞప్తి

### -తెలంగాణ బాక్సింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అనంత ప్రతాపరెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

బాక్సింగ్ క్రీడలో అర్హత లేని వారు ఆడుతున్నారని, అలాంటి వారిని గుర్తించి కఠిన చర్యలు చేపట్టాలంటే తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ వైస్ చైర్మన్ సోనీ బాల దేవికి బాక్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంత ప్రతాపరెడ్డి బృందం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు శనివారం హైదరాబాద్ లోని క్రీడా ప్రాధికార సంస్థ కార్యాలయంలో సోనీ బాలాదేవి ని కలిసి సీఎం కప్ బాక్సింగ్ పోటీల గురించి చర్చించారు. అలాగే కొన్ని జిల్లాలలో కొందరు వ్యక్తులు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి డబ్బులు వసూలు చేసి అర్హత లేకపోయినప్పటికీ క్రీడల్లో చేర్పించి ఆడిస్తున్నారని ఆమె దృష్టికి తీసుకెళ్లారు.

# అయ్యప్ప స్వాముల మాల ఎంతో పవిత్రమైనది

### ప్రత్యేక పూజలు పాల్గొన్న కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్.

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిసెంబర్ 21:



అయ్యప్ప స్వాముల మాల ఎంతో పవిత్రమైనదాని, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 6వ వార్డు రాయల్ ఎన్ క్లేవ్ అయ్యప్ప దేవాలయంలో శనివారం గురుస్వామి కపిల్ బరాబరి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప పూజ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, వి.ఆర్ హాస్పిటల్ ఎం.డి.నందకిషోర్ లు పాల్గొన్నారు. అనంతరం జంపన ప్రతాప్ మాట్లాడుతూ... ఎనిమిది సంవత్సరాల నుండి కపిల్ గురు స్వామి అయ్యప్ప స్వాములకు సేవ చేసుకుంటూ స్వాములకు పవిత్రతతో నియమ నిష్టలతో భిక్ష తో పాటు అల్పాహారం అందజేయడం అభినందనీయమని అన్నారు. అయ్యప్ప స్వామి కరుణ కటక్షాలు కపిల్ బరాబరి స్వామికి ఉండాలని, ఎంతో మందికి సేవ చేసుకునే సంకల్పం ఇవ్వాలని, వారి కుటుంబానికి మంచి జరగాలని కోరారు. ఈ పూజ కార్యక్రమంలో వెంకటేశం, రాము, రాకేష్, మాధవ్, తదితరులు పాల్గొన్నారు..